

ఆకునూర్‌లో మాట్లాడుతున్న కెప్టెన్ లక్ష్మీకాంతారావు

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- మిషన్ కాకతీయతో చెరువుల మరమ్మతులు
- మరోసారి కేసీఆర్ ప్రభుత్వమే
- మాజీ మంత్రి, కెప్టెన్ లక్ష్మీకాంతారావు

సైదాపూర్, నవంబర్ 18: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని మాజీ మంత్రి, కెప్టెన్ లక్ష్మీకాంతారావు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఎలబోతారం, ఆకునూర్, గొడిశాల, సైదాపూర్ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాల వల్ల ప్రయోజనం చేకూరిందని వివరించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మతులతో నీరు నిలువ ఉండి భూగర్భజలాలు పెరిగాయన్నారు. రైతన్నల కోసం కరెంటు ఉచితంగా అందిస్తుందని, తెలంగాణ రాకముందు ఉన్న కరెంటు కష్టాలు ఇప్పుడున్నాయా..? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం పని చేసే ప్రభుత్వమని తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించారన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓపికగా ప్రభుత్వం చేసిన పథకాలు, అభివృద్ధిని వివరించాలన్నారు. సైదాపూర్ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త ముజ్జిగ రామకృష్ణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు మ్యాకల శిరీషాముకుందారెడ్డి, చింత లతాకుమారస్వామి, ఎంపీటీసీ బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, గౌడ సంఘం జిల్లా నాయకులు అనగోని వీరన్నగౌడ్, దిశ కమిటీ స భ్యురాలు ఓరుగంటి దేవేంద్ర, నాయకులు భాస్కర్‌రావు, ముత్యాల వీరారెడ్డి, ముత్యాల గాంధీయాదవ్, కూతురు విద్యాన్‌రెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, ఎర్రం నారాయణరెడ్డి, పైడిపల్లి రవీందర్, పొడిశెట్టి శ్యాం, బర్మావత్ శంకర్‌నాయక్, పిల్లి కొంరయ్య, భూపెల్లి రవీందర్, బోనగిరి అనిల్, నిఖిల్, కొల్ల శంకర్‌రెడ్డి, చిన్నరాజిరెడ్డి, గుడికందుల రాజు, పోలోజు రాజు, పొడిశెట్టి అజయ్, సురేశ్, రమేశ్ ఉన్నారు.

# భూకబ్జాలకు కేరాఫ్ కాంగ్రెస్

- అందుకే ధరణి పోర్టల్‌పై దుష్ప్రచారం
- ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ అంధకారమే
- రేపటి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీఆర్

మానకొండూర్, నవంబర్ 18: 'గతంలో భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఆపార్టీ నాయకులే. అందుకే ధరణి పోర్టల్‌పై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో అనేక భూసమస్యలు పరిష్కారమయ్యాయి.' అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు తెలిపారు. ఈనెల 20న తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లోని శ్రీచైతన్య కళాశాల ప్రాంగణంలో నిర్వహించే మానకొండూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ వాదులు, విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు సభకు హాజరై విజయవంతం చేయాలని జీవీఆర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటే ఉండి తన ఆట, పాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించిన రసమయి బాలకిషన్‌పై నమ్మకంతో సీఎం కేసీఆర్ మూడుసార్లు టికెట్ కేటాయించాడని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు రసమయిని ఆశీర్వదించి భారీ మెజార్టీ ఇచ్చారని, మరోసారి కూడా ఆదరించాలని కోరారు. నియోజకవర్గానికి తలాపునే ఉన్న ఎల్ఎండీ రిజర్వాయర్ కేవలం వర్షాకాలంలోనే మాత్రమే పూర్తిస్థాయిలో నీటిమట్టం ఉండేదని కానీ, ఇప్పుడు కాళేశ్వరం జలాలతో ఎండాకాలంలో కూడా నిండుకుండను తలపిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ అంధకారమవుతుందని, కరెంట్ కష్టాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ నాయకులు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, రసమయి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి, సర్పంచులు రొడ్డ పృథ్వీరాజ్, దేవ సతీశ్‌రెడ్డి, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్, వెంకటస్వామి, రుద్రారం సాయికుమార్, నెల్లి శంకర్, గంగుల రవి, వరుకోలు రాకేశ్, పిండి సందీప్, దేశబోయిన ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీఆర్

# నేను అభివృద్ధి చేస్తుంటే.. బండి విధ్వంసాన్ని కోరుతుండు

- అవినీతి ఆరోపణలతోనే ఆయన పదవి పోయింది
- బండి సంజయ్‌కి ఓట్లు అడిగే అర్హత లేదు
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేషన్, నవంబర్ 18: కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి, చేసి గొప్ప నగరంగా మార్చాలని తాను ఆలోచన చేస్తుంటే బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ మాత్రం విధ్వంసం జరగాలని కోరుకుంటున్నారని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు. నగరానికి తలమానికంగా కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తే, అది కూలిపోవాలని బండి సంజయ్ అంటున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం నగరంలోని 44, 45, 26 డివిజన్లలో ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళహారతులతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గంగుల మాట్లాడారు. సమైక్య పాలనలో కరీంనగర్ అభివృద్ధి కోసం అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని నిధులు అడిగితే వెకిలిగా నవ్వాడని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశానని తెలిపారు. 40 ఏండ్లలో జరగని అభివృద్ధిని పదేండ్లలో చేసి చూపించామని తెలిపారు. ఎన్నికల వేళ మళ్లీ విషనాగులు వస్తున్నాయని హెచ్చరించారు. హైదరాబాద్ సంపదను దోచుకుని తెలంగాణను గుడ్డి దీపం చేయాలని కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్‌ను ఓడిస్తే వారి ఆటలకు అడ్డే లేకుండా పోతుందని ఎదురు చేస్తున్నారని పేర్కొన్నారు. సమైక్య పాలనలో కరెంటు రాక సాగునీరు లేక అరిగోస పడ్డామని గుర్తు చేశారు. పచ్చని తెలంగాణను దోచుకోవడమే ఆంధ్ర నాయకులు లక్ష్యంగా పెట్టుకున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీల రిమోట్ ఢిల్లీలో ఉంటుందని, వారికి అధికారం కట్టబెడితే ఆంధ్రకు సద్దులు మోస్తారని విమర్శించారు. కాంగ్రెస్ 30 కేసులున్న రౌడీషీటర్‌కు టికెట్ ఇచ్చిందన్నారు. బీజేపీ అభ్యర్థి ఎంపీగా గెలిచిన తర్వాత కనిపించాడా..? అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం ఒక్క రూపాయి తేలేదని విమర్శించారు. ప్రజల గురించి పట్టించుకోని బండి సంజయ్‌కి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. బండి సంజయ్‌పై అవినీతి ఆరోపణలు వారి పార్టీ అధిష్టానం చేసిందని, రాష్ట్ర అధ్యక్షుడి హోదాల్లో టికెట్లు అమ్ముకుంటున్నావని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తీసేసిందని ఆరోపించారు. పార్టీ ఫండ్ దుర్వినియోగం చేస్తున్నావని రాత్రికి రాత్రే పదవిలో నుంచి తీసేశారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కరీంనగర్‌కు అవసరమా..? అని ప్రశ్నించారు. 'బండికో బగావో కరీంనగర్‌కు బచావో' అని పిలుపునిచ్చారు. గత ఎన్నికలో పైసలు లేవని భార్యపై ఉన్న పుస్తెల తాడు అమ్ముకొని పోటీ చేస్తున్నానని చెప్పిన బండి సంజయ్.. ఇప్పుడు ఎన్నికల్లో ఎలా డబ్బులు పంచుతున్నారని ప్రశ్నించారు. మనం ఒక తప్పు చేస్తే మన పోరగాళ్ల నోట్లో మన్ను కొట్టినట్టు అవుతుందన్నారు. ఆంధ్రోళ్లకు, ఢిల్లీ పార్టీలకు అధికారం కట్టబెడితే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ప్రస్తుతం సాగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. తనను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. పదేండ్ల అభివృద్ధి కావాలో 50 ఏళ్ల దారిద్ర్యం కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రచారంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు మెండి శ్రీలతాచంద్రశేఖర్, నక్క పద్మ కృష్ణ, వినోద శ్రీనివాస్, నాయకులు మారుతి, హరికృష్ణ, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.



44వ డివిజన్‌లో మంత్రి గంగులకు స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ మెండి శ్రీలత





44వ డివిజన్‌లో మాట్లాడుతున్న కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్, ప్రచారానికి హాజరైన ప్రజలు

# 'దళితబంధు'లో అవినీతిని నిరూపించాలె



- లేకుంటే ఎన్నికల నుంచి తప్పుకొంటవా?
- మధురానగర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా?
- మేడిపల్లి సత్యానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సవాల్

మాట్లాడుతున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, నవంబర్ 18: దళితబంధులో తాను అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి సత్యం చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, తాను అవినీతికి పాల్పడితే మధురానగర్ చౌరస్తాలో ఆధారాలతో నిరూపించాలని.. లేదంటే ఎన్నికల నుంచి తప్పుకోవాలని మేడిపల్లి సత్యానికి చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సవాల్ విసిరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. మండలంలోని మధురానగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుంకె రవిశంకర్ మాట్లాడారు. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటనతో బీఆర్ఎస్‌లో జోష్ వచ్చిందన్నారు. మహిమాన్విత పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయాన్ని ₹వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. గంగాధర మండలంలోని గర్శకుర్తి, రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామనడంపై హర్షం వ్యక్తం చేశారు. పోతారం రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల నిర్మాణం, మద్దట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రజలు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు శుక్రుద్దీన్, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలసంకుల అనంతరావు, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, కొండగట్టు డైరెక్టర్ ఉప్పుల గంగాధర్, సర్పంచులు వేముల లావణ్యఅంజి, మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, శ్రీమల్ల మేఘరాజు, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, రామిడి సురేందర్, ఆకుల మధుసూదన్, మహేశుని ఈశ్వరయ్య, కర్ర బాపురెడ్డి, నారాగరపు సత్యనారాయణ, గునుకొండ బాబు, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ అబ్బాస్, సోకల మల్లేశం, లింగాల దుర్గయ్య, దోమకొండ మల్లయ్య, గుండవేణి తిరుపతి, గంగాధర కుమార్, గంగాధర సంపత్, ద్యావ సంజీవ్, గంగాధర వేణు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాక్లయింటు నారెడ్డి రాంరెడ్డి తండ్రి: రాజిరెడ్డి నివాసం: ఇ.నెం. 2-10-1807/1, భాగ్యనగర్, కరీంనగర్ గారు తానం రఘు, తండ్రి: అంజయ్య, నివాసం: ఇ.నెం. 12-2-823/B/5, సత్యసాయి మార్గ్, హైదరాబాద్ గారి AGPA హోల్డర్లు అయిన కె. పవన్‌కుమార్, తండ్రి: కీ॥శే॥రాములు & ఎస్. ఆనంద్‌కుమార్ తండ్రి కీ॥శే॥ లక్ష్మయ్య, ఇద్దరి నివాసం హైదరాబాద్ గార్ల నుండి రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, నాదర్‌గోల్ గ్రామంలో సర్వేనెం.68, 79 & 80, ప్లాటు నెం. 305, విస్తీర్ణం 311 చ.గ.లను రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 2534/2007 తేది: 17-02-2007 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి ప్రాపర్టీకి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 2173/1985 తేది: 18-02-1985 గలది ప్రయాణ సమయంలో కరీంనగర్‌లోని గీతాభవన్ ఏరియా లో పోయినదని నాక్లయింట్ తెలిపినారు. ఇట్టి విషయమై నా క్లయింట్ PS-II టౌన్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేయగా చర్య తీసుకున్న పోలీసు వారు ఇట్టి దస్తావేజు, దొరకలేదని సర్టిఫికేట్ నెం. 1520061123161402269З తేది: 11-11-2023 రోజునే ధృవీకరించినారు. కావున సదరు డాక్యుమెంటు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు.

ఇట్లు : సం/- దొగ్గలి తిరుపతి, అడ్వకేట్
ఇ.నెం. 7-2-79, మంకమ్మతోట, కరీంనగర్
సెల్: 9441405275, 9966991744